| Published Date: | Saturday 8th September, 2018 | Publication: | Namasthe Telangana (Telugu) [Hyderabad] |
|---|---|---|---|
| Journalist: | Bureau | Page No: | 24 |
| MAV/CCM: | 72,912/15.19 | Circulation: | 262,588 |




మాదాపూర్‌లోని ఫానిక్స్ ఏరీనా ఆడిటోరియంలో పర్యావరణవేత్త, రచయిత, ఫొటోగ్రాఫర్ ఇందు చింత రచించిన 'థెయ్యమ్ – మెర్జింగ్ విత్ ది డివైన్' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన థెయ్యమ్ నృత్య ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకున్నది. అంతకుముందు ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ సలహాదారు కేవీ రమణ చారి మాట్లాడుతూ ప్రాచీన సంస్కృతీ సంప్రదాయాలను కాపాడడంలో కళాకారుల పాత్ర అద్వితీయమన్నారు. ఈ కార్యక్రమంలో సూర్య స్టేజ్ అండ్ ఫిల్మ్ సొసైటీ వ్యవస్థాపకులు సూర్య కృష్ణ మూర్తి, ది ఇంగ్లిష్ అండ్ ఫారెన్ లాంగ్వేజస్ యూనివర్సిటీ ప్రొఫెసర్ సచీ మాధవన్, కథక్ క్షేత్ర వ్యవస్థాపకులు, డైరెక్టర్ అంజు బాబు తదితరులు పాల్గొన్నారు. –కొండాపూర్